# రాహుల్ గాంధీపై అనర్హత వేటుపై భగ్గుమన్న కాంగ్రెస్

- పాల్వంచ పట్టణం అంబేడ్కర్ సెంటర్‌లో మోడీ దిష్టి బొమ్మను దహనం
- మోడీ నియంతృత్వ పాలనకు ఈ ఘటన నిదర్శనం
- భారత్ జోడో యాత్రను చూసి మోడీకి భయం పట్టుకుంది
- అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు
- అసభ్యపదజాలంతో మాట్లాడుతున్న వారందరిపై అనర్హత వేటు వేసే దమ్ము బీజేపీకి ఉందా
- టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ





**శామ్, మార్చి24(కెరటం ప్రతినిధి)**

రాహుల్ గాంధీపై అనర్హత వేటుపై కాంగ్రెస్ పార్టీ భగ్గుమన్నది. ఈ ఘటనను నిరసిస్తూ.. టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణం అంబేడ్కర్ సెంటర్‌లో మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ మోడీ నియంతృత్వ పాలనకు ఈ ఘటన నిదర్శనం అని, రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని, మోడీ భావ ప్రకటన హక్కును కాలరాస్తున్నడని, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చూసి మోడీకి భయం పట్టుకుందని, అందుకే ఇంతటి నీచమైన చర్యకు పాల్పడ్డారని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ కుటుంబల మీద చేసిన వాక్యాలు మోడీకి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఇలా అనర్హత వేటు వేసుకుంటూ పోతే ముందుగా బీజేపీ వారిపైన వేయాల్సి వస్తుందన్నారు. భారత్ జోడో ద్వారా ప్రజల్లో రాహుల్ గాంధీకి వస్తున్న ప్రజాదారణ చూసి, యాత్రలో ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను పార్లమెంట్లో రాహుల్ గాంధీ మోడీని ఎండకడతారని భావించి ఇటువంటి హేయమైన చర్య పాల్పడ్డారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ మోడీ అదాని చీకటి ఒప్పందంపై మాట్లాడి పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేయడం మోడీకి కంటిమీద కునుకు లేకుండా చేశాయని, రాజకీయ ప్రసంగాలపై కేసులు పెట్టి అనర్హత వేటు వేయడం సరియైనది కాదని అన్నారు. దేశంలో అనేకమంది ప్రజాప్రతినిధులు అసభ్యపదజాలంతో మాట్లాడుతు న్నారని, వారందరి పై అనర్హత వేటు వేసే దమ్ము బీజేపీకి ఉందా అని ప్రశ్నించారు. ఈ విషయం పై న్యాయపరంగా పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు చారీ, ఐఎన్‌టీయూసీ జలీల్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు చాంద్ పాషా, సీనియర్ నాయకులు పైడిపల్లి మనోహర రావు, కొండం వెంకన్న గౌడ్, రాము నాయక్,చంద్రగిరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వర రావు, షఫీ, భాను తేజ, అనిల్, శెట్టిపల్లి వెంకట్, ఏలూరి రాజేష్, సూర్య కిరణ్ తదితులు పాల్గొన్నారు.

### వచ్చే నెల 2 తేదీ నుండి బీఆర్ఎస్

# ఆత్మీయ సమ్మేళనాలు

- సీఎం కేసీఆర్ పాలనలో గడపగడపకు సంక్షేమ ఫలాలు
- ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలి...
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



రేగా కాంతారావు

**శామ్, మార్చి24(కెరటం ప్రతినిధి)**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పినపాక నియోజకవర్గం మండలాలు గ్రామాల వారీగా వచ్చేనెల 2 తేదీ నుంచి 12వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అజేయమైన శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఎదిగింది అని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనంత 60 లక్షల మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలన్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుంద అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇస్తున్నదని, ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందిస్తున్నది అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతుంది అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంది అని పేర్కొన్నారు, మన రాష్ట్రంలో అమలవుతున్న రైతుబంధు రైతు బీమా పథకాలను ఐక్యరాజ్యసమితి ప్రసంశించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలితాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేసి ప్రజలను పార్టీ వైపునకు తిప్పుకోవాలని సూచించారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు వారు సూచించారు.

**బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాల ప్రణాళిక సిద్ధం..**

ఏప్రిల్ 2 తేదీ పినపాక మండలం, 3వ తేదీ నాడు మణుగూరు టౌన్, 4వ తేదీ నాడు మణుగూరు టౌన్, 5వ తేదీనాడు అశ్వాపురం మండలం, 6వ తేదీనాడు బూర్గంపాడు మండలం, 7వ తేదీనాడు ఆళ్లపల్లి మండలం, 8వ తేదీనాడు గుండాల మండలం, 9వ తేదీ నాడు పినపాక మండలం, 10వ తేదీనాడు అశ్వాపురం మండలం, 11వ తేదీనాడు బూర్గంపాడు మండలం, 12వ తేదీనాడు మణుగూరు రూలర్ మండలాలు నిర్వహిస్తున్నట్లు అన్నారు.

# అభివృద్ధికి దక్కిన సత్కారం

- ఉత్తమ పంచాయతీలకు నేషనల్ అవార్డులు
- లక్ష్మీదేవిపల్లి మండలంలో 18 పంచాయతీలు ఎంపిక
- ఎంపీపీ భూక్యా సోనా ఆధ్వర్యంలో పరిషత్ కార్యాలయంలో ఘన సత్కారం
- సర్పంచులు, కార్యదర్శులను సర్టిఫికెట్, మెమెంటోతో పాటు సన్మానం





**శామ్, మార్చి24(కెరటం ప్రతినిధి)**

పల్లెలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలు అన్నట్టుగా.. పల్లెలను.. తండాలను పాలకులు, అధికారుల సమన్వయంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పంచాయతీలకు నేషనల్ అవార్డులు వరించాయి. ఈ అవార్డులకు లక్ష్మీదేవిపల్లి మండలంలో 18 పంచాయతీలు ఎంపిక చేశారు. బావోజి తండా, ఎదురుగడ్డ, హమాలి కాలనీ, మైలారం, శేషగిరినగర్, లక్ష్మీదేవిపల్లి, ప్రశాంతి నగర్, శ్రీనగర్ కాలనీ, కారుకొండ, దుద్యా తండా, అశోక్ నగర్ కాలనీ, గట్టుమల్ల, అనిశెట్టిపల్లి, లాల్ తండా, సీతారాంపురం, లక్ష్మీపురం, కొత్త చింతకుంట, రేగళ్ల పంచాయతీలను ఎంపిక చేశారు. దీనిలో భాగంగా శుక్రవారం పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి అధికారి, జెడ్పీ సీఈవో ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు భూక్యా సోనా అధ్యక్షతన సంబంధింత పంచాయతీ గౌరవ సర్పంచ్‌లను, పంచాయతీ కార్యదర్శులును సర్టిఫికెట్, మెమెంటోతో పాటు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ, యంపిటిసి సభ్యులు స్వాతి, బద్రమ్మ, రాంబాబు, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు బలరాం, 18 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కవిత, నరేష్, తాటి పద్మ, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, తదితరులు ఎంపీడీవో రామారావు, ఎంపీవో శ్రీనివాస్, 18 గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.